క్లుప్తంగా

కూకట్‌పల్లి వినాయక భక్త బృందం నూతన కమిటీ

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయం వద్ద 47 సంవత్సరాలుగా వినాయక నవ రాత్రులు ఎంతో వైభవంగా జరుగుతున్నాయి. ఈ సంవత్సరం కూడా వైభవంగా నిర్వహించ నున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. వినాయక కమిటీ చైర్మన్‌గా నాయినేని సూర్యప్రకాష్‌రావు, అధ్య క్షుడిగా చౌదరి నర్సింగరావు, కన్వీనర్‌గా అర్శ నపల్లి సూర్యారావు, కోశాధికారిగా చౌదరి సూర్యారావు, సలహాదారులుగా అంత య్యగారి జలవేందర్‌రావు, నాయినేని పద్మారావు, తంగినేని పద్మారావు, అర్శనపల్లి రంగారావు, ప్రధాన కార్యదర్శులు జి. పాపా రావు, వడ్డేపల్లి శ్రీనివాసరావు, వై. పద్మయ్య, ఉపాధ్యక్షులుగా గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, ఆకుల వెంకటస్వామి, మొలుగు ప్రకాశ్ రావు, అర్శనపల్లి జనార్దన్‌రావు, కార్యదర్శులు డి. వెంగళ్‌రావు, డి. వెంకట్‌రావు, వై. మల్లేష్, ఎ. నాగరాజు, ఎం. తిరుపతిరావు, కె. తిరుపతి రావు, డి. లక్ష్మీ నారాయణ, కార్యవర్గ సభ్యు లుగా శ్రీనివాసగౌడ్, శంకర్ చౌదరి, దిలీప్, బాలకుమార్, సాయి సూర్య, క్రిష్ణప్రియ, కె. శంకర్‌రెడ్డి, వినోద్‌ను నియమించారు.

ఎమ్మెల్యే టికెట్లకు విద్యార్థి నేతల దరఖాస్తులు

ఉస్మానియా యూనివర్సిటీ: రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ కోసం కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఓయూ విద్యార్థి నేతలు దరఖాస్తు చేసుకున్నారు. తెలంగాణ ఉద్యమం లో పాల్గొని నాటి నుంచి పార్టీలలో పని చేస్తున్న సుమారు 50 మందికి పైగా విద్యార్థి నాయకులు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే అవకాశం కల్పిం చాలని వినతి పత్రాలు సమర్పించారు. పోటీ చేసే అవకాశం లభిస్తుందో లేదోనని విద్యార్థి నాయకుల్లో ఉత్కంఠ నెలకొంది.

ఈవీఎం, వీవీప్యాట్‌పై అవగాహన

లాలాపేట: లాలాపేటలో బుధవారం ఎలక్ట్రా నిక్ ఓటింగ్ మిషన్ వీవీ ప్యాట్‌తో సంచార ప్రద ర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈవీఎం ద్వారా ఓటేసే విధానంపై అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా స్థానికులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. స్థానిక ఎన్నికల అధికారి, ఏఈ వెంకటేష్, సిబ్బంది, ఆయా పార్టీల నేతలు సునీల్ ముదిరాజ్, మల్లికార్జున్, ప్రవీణ్‌లాల్, ప్రకాష్‌గౌడ్ పాల్గొన్నారు.

వివేకానందనగర్ సమస్యలను పరిష్కరించాలి



మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ శ్రీవివేకానందన గర్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు బుధవారం సంక్షేమ సంఘం అధ్యక్షుడు రోణం కి జగన్నాథం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఎల్‌టీ కేబుల్ విద్యుత్ వైర్లు, బంచ్ కేబుల్, పాడైపోయిన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త విద్యుత్ స్తం భాల ఏర్పాటు చేయాలన్నారు. శుభకార్యాలు నిర్వహించుకునే కమిటీహాల్‌లో వార్డు కార్యా లయం నిర్వహిస్తున్నందున దానిపై మరో అం తస్తు నిర్మించాలని కోరారు. దీనిపై సానుకూ లంగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికా రులకు నిధులు మంజూరు చేయాలని ఆదేశిం చారన్నారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మె ల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మూడోరోజుకు చేరిన 'పెన్‌డౌన్'

నిలిచిపోయిన పాఠ్యాంశాల బోధన



తెలంగాణ మహిళ వర్సిటీలో ఆందోళన

ఉస్మానియా యూనివర్సిటీ: ఉద్యోగాల పర్మనెం ట్ కోసం కాంట్రాక్టు అధ్యాపకులు చేపట్టిన ఆం దోళన కార్యక్రమాలు 12 వర్సిటీలకు వ్యాపించి నట్లు జేఏసీ నాయకులు సీమర్ల విజేందర్‌రెడ్డి పేర్కొన్నారు. అధ్యాపకులు చేపట్టిన పెన్‌డౌన్, చాక్‌డౌన్ ఆందోళన కార్యక్రమాలు బుధవారం తో మూడో రోజుకు చేరాయి. రాష్ట్రంలో గురు కుల కళాశాలతో పాటు ఇంటర్, డిగ్రీ, పాలిటెక్ని కల్ కాలేజీల్లో పని చేస్తున్న కాంట్రాక్టు అధ్యాప కులను పర్మనెంట్ చేసి కేవలం వర్సిటీల అధ్యా పకులను పక్కన పెట్టడం దారుణమన్నారు. తెలంగాణ కోసం ఉద్యమించిన కాంట్రాక్టు అధ్యాపకుల కుటుంబాలను ఇబ్బంది పెట్టడం బాధాకరమన్నారు. వర్సిటీలలో 25 ఏళ్లుగా బోధించే అధ్యాపకులు పర్మనెంట్‌కు అర్హులు కాదా అని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ ఉద్యోగా లను పర్మనెంట్ చేస్తామని రెండు సార్లు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. ఇదిలా ఉం డగా కాంట్రాక్టు అధ్యాపకుల ఆందోళన కారణం గా ఆయా వర్సిటీల పరిధిలోని కాలేజీల్లో పాఠ్యాంశాల బోధన నిలిచిపోయింది.

చిన్నికృష్ణులు.. చిట్టి గోపికలు



కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలు సందడిగా జరిగాయి. విద్యార్థులు శ్రీకృష్ణ, గోపికల వేషధారణలో పాఠశాలలకు వచ్చి అందరినీ అబ్బురపరిచారు. మాధవరం కాలనీ నారాయణ స్కూల్ హెచ్‌ఎం శ్వేత మాట్లాడుతూ... మన భారత సంస్కృతీ సంప్రదాయాలు విద్యార్థు లకు తెలియాలనే ఉద్దేశంతో ఈ వేడుకలు నిర్వహించామన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో భారత ఇతిహాసాల పట్ల ఆసక్తి పెరుగుతుంద న్నారు. అంతేకాకుండా ఆధ్యాత్మిక భావన కలుగుతుందన్నారు. పిల్లలను చక్కగా శ్రీకృష్ణ, గోపికల వేషధారణలో అలంకరించినందుకు తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.

-కూకట్‌పల్లి/ఆల్విన్‌కాలనీ











సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ



కూకట్‌పల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన శిక్షణ తరగతుల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు



- ముగిసిన హిందీ సబ్జెక్ట్ తరగతులు

కూకట్‌పల్లి: రాష్ట్ర ప్రభుత్వం విద్యా ప్రమాణాలు పెంచేందుకు ఎన్నో కార్యక్రమాలను చేపడుతోంది. ఈ సందర్భంగా పాఠశాలల రూపురేఖలు మార్చే విధంగా ×మనఊరు – మనబడి®అనే కార్యక్రమం కింద మౌలిక వసతుల కల్పన, విద్యా ప్రమాణాల పెంపునకు ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తోంది. ఉపాధ్యాయులకు సబ్జెక్టుల వారీగా మూడు రోజుల పాటు ప్రత్యేక శిక్షణ ఇచ్చింది. కూక ట్‌పల్లిలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మూడు రోజుల పాటు హిందీ సబ్జెక్టుపై నిర్వహించిన శిక్షణ తరగతులు బుధవారంతో ముగిశాయి.

- కోర్స్ డైరెక్టర్ కిషన్, హెచ్‌ఎం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యాప్రమాణాలు పెంచే విధం గా బోధన పద్ధతిని మెరుగుపర్చుకుంటూ విద్యార్థులను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ శిక్షణ తరగతుల్లో రిసోర్స్ పర్సన్స్‌గా సీనియర్ హిందీ ఉపాధ్యాయుడు వీఎస్ఎస్ శర్మ, పాఠశాల సహాయకులు రోహిత్‌కుమార్, మహావీర్‌సింగ్ పాఠశాల సహాయకుడు ఎ.లత, పాఠశాల సహాయకులుగా వ్యవహరించారు. మొత్తం ఐదు మండలాలైన బాలానగర్, కూకట్ పల్లి, కుత్బుల్లాపూర్, దుండిగల్, మేడ్చల్ హిందీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

16వేల మందికి కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశాం

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి నియోజకవర్గంలోని 55 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను బుధ వారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తన క్యాం పు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఇప్పటి వరకు 16వేల మందికి కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశామన్నారు. కేసీఆర్ పాలనలో ప్రతి కుటుంబానికి ఏదో ఒక సంక్షేమ పథకం ద్వారా లబ్ధి చేకూరుతోందని తెలిపారు. అదే విధం గా మంత్రి కేటీఆర్ అంతర్జాతీయ పెట్టుబడులను హైదరాబాద్‌కు తీసుకొస్తూ ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని పేర్కొన్నారు. భవిష్య త్‌లో ప్రపంచంలోనే అత్యున్నత నగరంగా హైద రాబాద్ నిలవబోతుందని అన్నారు.

మహిళల సాధికారత, అభ్యున్నతికి ఎంతో కృషి



ద్వాక్రా మహిళలతో మాట్లాడుతున్న కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ

కూకట్‌పల్లి: డివిజన్ పరిధిలోని ద్వాక్రా మహిళలు, సమైక్య గ్రూపులు, ఆర్‌పీలతో బుధవారం కార్పొరే టర్ జూపల్లి సత్యనారాయణ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళల సాధికారతకు, వారి అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. అదే విధంగా ఎమ్మెల్యే మాధవరం కృ ష్ణారావు నియోజకవర్గంలోని మహిళలకు ఎన్నో విధాల సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలి పారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పను లను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారిని కోరారు. మళ్లీ అధికారం కట్టబెడితే మహిళలను అన్ని విధాలా ఆదుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఓ సుజాతా, కూకట్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు సం తోష్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, మహిళా అధ్యక్షు రాలు జానకి తదితరులు పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాలను పర్యవేక్షిస్తూ ఉండాలి

అధికారులకు కార్పొరేటర్ ఆదేశం

ఆల్విన్‌కాలనీ: రెండు రోజులుగా ఎడతెరిపి లేకుం డా కురిసిన భారీ వర్షాల కారణంగా పరికి చెరువు పరిసర ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. ధర ణినగర్, ఆల్విన్‌కాలనీ ఫేజ్–2లోని ఇంటింటికీ వెళ్లి బుధవారం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ నిత్యా వసరాలను అందజేశారు. నాలుగైదేళ్లలో ఎన్నడూ లేని విధంగా అత్యధిక వర్షపాతం నమోదు కావడం తో పరికి చెరువు పరిసర ప్రాంతవాసులు ముం పుతో ఇబ్బంది పడ్డారని తెలిపారు. ప్రస్తుతానికి ఎలాంటి సమస్య లేకుండా చర్యలు తీసుకుం టున్నామని పేర్కొన్నారు. వర్షాలతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని కోరారు. లోతట్టు ప్రాం తాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో యువనేత దొడ్ల రామకృష్ణగౌడ్, కృష్ణారావు, రాజబాబు, రాములుగౌడ్, జూపల్లి జనార్దన్‌రావు, రమేష్‌గౌడ్, సత్యంరావు తదితరులు పాల్గొన్నారు.



ముంపు ప్రాంతాల్లో నిత్యావసరాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

ఆల్విన్‌కాలనీ: శేరిలింగంపల్లి నియోజకవర్గ పరి ధిలోని కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు క్యాంపు కార్యాల యంలో గురువారం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ చెక్కులు పంపిణీ చేయనున్నట్లు సిబ్బంది ఓ ప్రక టనలో తెలిపింది. వివేకానందనగర్, హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ, కూకట్‌పల్లికి చెందిన లబ్ధిదారులకు ఉదయం 9గంటలకు కార్పొరేటర్ల సమక్షంలో చెక్కులు అందజేస్తారని పేర్కొంది.

దిక్కుతోచని స్థితిలో ఉన్న వృద్ధుడిని చేరదీసిన పోలీసులు



రాజేశ్వరి వృద్ధాశ్రమంలో వెంకట్‌రావును చేర్పించిన పోలీసులు

ఆల్విన్‌కాలనీ: దిక్కుతోచని స్థితిలో రోడ్డుపై పడి ఉన్న వెంకట్‌రావు అనే వయోవృద్ధుడిని పోలీసులు చేరదీశారు. బుధవారం వెంకట్‌రావును ఆల్విన్‌కాల నీలోని రాజేశ్వరి వృద్ధాశ్రమంలో చేర్పించారు. సేవా దృక్పథంతో ఆశ్రయం కల్పించిన ఆశ్రమ నిర్వాహకురాలు రాజేశ్వరిని సత్కరించి సన్మానిం చారు. ఇన్నాళ్లు వృద్ధుడికి అండగా ఉన్న కిరణ్, నిర్వాహకురాలు రాజేశ్వరిని పోలీసులు అభినందిం చారు. జీహెచ్‌ఎంసీ, పోలీసులు, కాలనీవాసులు అనాథలను తీసుకువచ్చి ఆశ్రమంలో చేర్పించ వచ్చని ఆమె పేర్కొన్నారు.

ఐఆర్‌సీఎస్ యూత్ కన్వీనర్‌గా మణిదీప్

సనత్‌నగర్: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (ఐఆర్‌సీ ఎస్) హైదరాబాద్ జిల్లా యూత్ కన్వీనర్‌గా బేగం పేట కుందన్‌బాగ్ అపార్ట్‌మెంట్స్‌కు చెందిన మణి దీప్ నియమితులయ్యారు. ఈ మేరకు నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రీతిపటేల్, హైదరాబాద్ జిల్లా చైర్మన్ మామిడి భీంరెడ్డి బుధవారం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మణిదీప్ మాట్లాడుతూ.. అత్యవసర సమయంలో రక్తాన్ని అందించడంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రధాన పాత్ర పోషిస్తోందన్నారు. సంస్థ చేపడుతున్న సామాజిక బాధ్యతల్లో తనను భాగ స్వామ్యం చేస్తూ యూత్ కన్వీనర్‌గా నియమించడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. తనపై ఉం చిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా కర్తవ్య దీక్షతో బాధ్యతలు నిర్వర్తిస్తూ అత్యవసర పరిస్థితుల్లో రక్తాన్ని అందించి బాధితుల ప్రాణాలను కాపాడ డంలో తన వంతు కృషి చేస్తానన్నారు.



నియామకపత్రం అందుకుంటున్న మణిదీప్

పేద విద్యార్థులకు బ్యాగ్ కిట్ల పంపిణీ



బ్యాగ్ కిట్లు అందుకున్న విద్యార్థులతో కార్పొరేటర్ కొడిచర్ల మహేందర్, యూత్ ఫర్ సేవా నాయకులు

మూసాపేట: శ్రీ సాయి విద్యానికేతన్, ఎస్ఎం మోడల్ స్కూల్, గౌతమి హైస్కూల్‌లో పేద విద్యా ర్థులకు మూసాపేట కార్పొరేటర్ కొడిచర్ల మహేం దర్ బ్యాగులు, నోట్ బుక్స్, పెన్నులు, స్టేషనరీ సామగ్రితో కూడిన కిట్లను బుధవారం అందిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు చెందిన ప్రైవేట్ స్కూల్ విద్యార్థులకు గత సంవత్సరంలో కూడా వారికి స్కూల్ ఫీజులు, బ్యాగ్ కిట్‌లను అందించా నన్నారు. ఈ సంవత్సరం కూడా కనీసం బ్యాగులు కొనుక్కునే పరిస్థితి లేనటువంటి విద్యార్థులకు అందజేశామన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, నేటి విద్యార్థి రేపటి దేశ భవిష్యతను నమ్మి తనకు తోచిన సహాయం చేశానన్నారు. ఈ సేవా కార్యక్ర మాలను రాజకీయాల్లోకి రాకముందే 2012 సంవ త్సరం నుంచి ప్రారంభించానని తెలిపారు. తనకు సహకరించిన యూత్ ఫర్ సేవా బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వినోద్, తిరుపతి, యాదయ్య, కిషోర్, వెంకట్, భాస్కర్, యోగేష్, అబ్బాస్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే జమిలి డ్రామా

- ఫిరాయింపు నిరోధక చట్టాన్ని సంస్కరించాలి
- ప్రధానికి మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌రావు లేఖ



పంజగుట్ట: ఎన్నికల సమయంలో బీజేపీ ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే జమిలి ఎన్నికలు అంటూ కొత్త డ్రామాలకు తెరతీ శారని మాజీ ఎమ్మెల్యే, ఏపీఎస్ఆర్టీసీ మాజీ చైర్మన్ గోనె ప్రకాష్‌రావు అన్నారు. దేశంలో అత్యధిక రాష్ట్రాల్లో సుమారు 15 రాష్ట్రాల్లో బీజేపీ అధికారం లో ఉందని, జమిలి ఎన్నికలు జరపాలనే ఆసక్తి ఉం టే బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ప్రభుత్వాలను రద్దు చేసి 2024 ఏప్రిల్, మేలో జరిగే సాధారణ ఎన్నికలతో ఈ రాష్ట్రాలు కూడా ఎన్నికలు జరిపించవచ్చన్నారు. జమిలి ఎన్నికలు పక్కనపెట్టి ముందు ఫిరాయింపు నిరోధక చట్టాన్ని సంస్కరించాలని ఆయన హితవు పలికారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి లేఖ రాస్తున్నట్లు ఆయన వివరించారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జమిలి ఎన్నికలు జరపాలంటే పార్లమెంట్‌లో, రాజ్యసభలో అధికార పార్టీకి 2/3 మెజారిటీ ఉండాలని, ఈ మెజారిటీ రావాలంటే కొన్ని రాష్ట్రాల్లో కేసులు ఎదుర్కొంటున్న ముఖ్య మంత్రులను బ్లాక్‌మెయిల్ చేసి మద్దతు కూడగడ తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై త్వరలో ప్రధాని, రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ఎన్నికల కమిషన్‌కు వినతిపత్రాలు సమర్పిస్తామన్నారు.

ఆహార పొట్లాల అందజేత

సనత్‌నగర్: బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలను వరదల్లో వదిలేసిందని కాంగ్రెస్ పార్టీ సనత్‌నగర్ నియోజక వర్గ సీనియర్ నేత డాక్టర్ రవీందర్‌గౌడ్ అన్నారు. వర దలతో ముంపుబారిన పడ్డ బేగంపేట వడ్డెరబస్తీలో బుధవారం ఆయన పర్యటించి ఆహార పొట్లాలను అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షాలు వచ్చినప్పుడల్లా భ యంభయంగా గడపాల్సి వస్తోందని ప్రభుత్వం తమను పట్టించుకోవడం లేదని పలువురు తమ దృ ష్టికి తీసుకువచ్చారన్నారు. డీసీసీ జనరల్ సెక్రటరీ తోట మణిమాల, నాయకులు రమేష్, కమల్‌రాజ్, ప్రవీణ్‌కుమార్, కనకరాజు, మల్లేష్ పాల్గొన్నారు.



ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

మూసాపేటలోని పంచశీల పాఠశాలలో బుధవారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. డా. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు డి. శ్రీనివాసులు సర్వేపల్లి రాధాకృష్ణ గొప్పతనాన్ని విద్యార్థు లకు వివరించారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు.

– మూసాపేట

ముంపు బాధితులకు నిత్యావసరాల పంపిణీ



ముంపు బాధితులకు నిత్యావసరాలను అందజేస్తున్న పులిగొళ్ల శ్రీనివాస్‌యాదవ్

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ వి.రామారావునగ ర్‌లో ప్రతి సంవత్సరం వర్షాలకు ఓపెన్ నాలా పొంగి ప్రవహించటంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని... వారికి ఏ విధమైన సహాయం అందటం లేదని ఓబీసీ మోర్చా ఉపాధ్య క్షుడు పులిగొళ్ల శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన వరద ముంపు ప్రాంతంలోని వారికి సొంత నిధులతో బియ్యం, కూరగాయలు, కందిపప్పు, ఉల్లిపాయలు అందజేశారు. అల్పాహారం అందించి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా అల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు రామకృష్ణ, ఎస్సీ మోర్చా అల్లాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మల్లేష్, సాయియాదవ్, దుర్గాప్రసాద్, సతీష్, యాది, శ్రీకాంత్, రాజశేఖర్, శ్రీరామ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మారెడ్డి ప్రేమకుమార్ ఆధ్వర్యంలో...

అల్లాపూర్ డివిజన్‌లోని వరద ముంపు ప్రాంతా లను బుధవారం బీజేపీ సీనియర్ నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమకుమార్ సందర్శించి బాధిత కుటుంబాలకు అల్పాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు విజయ్‌కుమార్, జిల్లా అధికార ప్రతినిధి అమ్రేష్ రాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ముంపు ప్రాంతవాసులకు అల్పాహారాన్ని అందజేస్తున్న ముమ్మారెడ్డి ప్రేమకుమార్